క్లుప్తంగా

పోలీసుల తనిఖీలు

చర్ల: చర్ల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఆదివారం పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఇక్కడ ఆదివారం జరిగే వారపు సంతకు సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా, బీజాపూర్, దంతెవాడ జిల్లాల్లోని అటవీ ప్రాంత గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఆదివాసీలు తరలిరానుండగా వారి మాటున మావోయిస్టులు, సానుబూతిపరులు, మిలీషియా సభ్యులు, కొరియర్లు రావచ్చునన్న అనుమానంతో ఈ తనిఖీలను కొనసాగించారు. సీఐ ఏ రాజువర్మ నేతృత్వంలో ఎస్సైలు టీవీఆర్ సూరి, నర్సిరెడ్డి తనిఖీలను నిర్వహించారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

దమ్మపేట: మండలంలోని దురుదపాడు గ్రామంలో ఉన్న అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొనాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 17 నుండి 21 వరకు ఆలయ వార్షికోత్సవం, తిరునాళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ సోయం ప్రసాద్, కాసాని నాగప్రసాద్, జూపల్లి ఉపేంద్ర, యర్రా వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న ఓ సింగరేణి ఉద్యోగి అశ్వాపురం మండలంలోని ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి ఆర్థిక సహాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. పేరు చెప్పుకోవడానికి ఇష్టపడని సింగరేణి ఆ ఉద్యోగి వారి వివాహ వార్షికోత్సవం, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా రూ.10వేలను ఆర్థిక సహాయాన్ని సింగరేణి సేవా సమితి సభ్యులు ఏ.మంగీలాల్ చేతుల మీదుగా వృద్ధాశ్రమ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం వృద్ధాశ్రమ వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకుడు షేక్ షెహనాజ్, మెహరాజ్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు..

దుమ్ముగూడెం: మండలంలోని ప్రగళ్లపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్‌షర్క్యూట్‌తో ఇళ్లు దగ్ధమైన బాధిత జుంజురి నర్సింహారావు కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అన్నే సత్యనారాయణ మూర్తి, పార్టీ కార్యదర్శి కణితి రాముడు, నాయకులు జానిపాషా, సాగి శ్రీనివాసరాజు, జుంజురి జయసింహ, దామెర్ల శ్రీనివాసరావు, జీలకర్ర గంగరాజు కొండపల్లి నరేంద్ర, పిలక నాగేందర్ రెడ్డి, పాంద్రు రాము, కొప్పుల శేఖర్ పాల్గొన్నారు.

సర్వమతాల సారాంశం ఒక్కటే

చంద్రుగొండ: సర్వమతాల సారాంశం ఒకటేనని జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు ఫారుఖీరబ్బాని అన్నారు. మండలకేంద్రం చంద్రుగొండలో ఆదివారం రాత్రి మండలశాఖ అధ్యక్షుడు ఎండి.షబ్బీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఈద్‌మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దైవగ్రంథాలైన భగవద్గీత, బైబిల్, ఖురాన్‌ల ఉద్బోధనలు మానవజీవన శైలిని నిర్దేశిస్తున్నాయన్నారు. హిందు, ముస్లిం, క్రైస్తవ సోదరులందరూ ఇలా కలుసుకుని అహ్లాదకర వాతావరణం నెలకొల్పడం శుభసూచికమన్నారు. ఈ సదస్సులో జెట్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, దారం గోవిందరెడ్డి, యండి.ఖాజాహుసేన్, యండీ షరీఫ్, వివిధ ప్రముఖులు భోజ్యానాయక్, సారేపల్లి శేఖర్, కొదుమూరి దయాకర్‌రావు, భూపతి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రుక్మిణి జేఐహెచ్ యూత్ నాయకులు యండి.అష్రఫ్‌హుసేన్, యండి.అన్వర్, రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి చిత్రపటం ఎదుట పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు సంకా శంకర్, ఉన్నం నాగరాజు, జక్కంపుడి శ్రీను, గుగులోతు శ్రీను, సుధాకర్, వనమా శ్రీను పాల్గొన్నారు.

మణుగూరురూరల్: హరిహర సుదుతు, కలియుగ దైవం అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను వర్తక సంఘ కళ్యాణ మండలంలో ఆదివారం అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే అయ్యప్ప స్వామికి అర్చకులు నెయ్యి, పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామిని భక్తులు దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు మాలధారణ గురుస్వాములు తగిన ఏర్పాట్లు చేశారు.

ఆలయంలో ట్రైకార్ జీఎం

దుమ్ముగూడెం: మండలంలోని నడికుడి గ్రామంలో ఉన్న మహంకాళి చాముండేశ్వరి దేవీని ట్రైకార్ జీఎం కుంజా శంకర్‌రావు దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.

బాబాసాహెబ్ జయంతి వేడుకలు



మణుగూరుటౌన్: సింగరేణి ఆధ్వర్యంలో పీవీకాలనీలో అంబేడ్కర్ పార్క్ వద్ద..

బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం అన్నిచోట్ల ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర అనిర్వచనీయం అన్ని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిందిగా ఉద్బోధించారు.

– సాక్షి నెట్‌వర్క్



మణుగూరురూరల్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అన్నపురెడ్డిపల్లి: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్సై చంద్రశేఖర్



భద్రాచలం(భద్రాచలంఅర్బన్): కోర్టు ఆవరణలో న్యాయమూర్తి సూరిరెడ్డి ఆధ్వర్యంలో..



భద్రాచలం(భద్రాచలంటౌన్): నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్



మణుగూరురూరల్: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు



అశ్వారావుపేట(ములకలపల్లి): జగన్నాథపురంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



భద్రాచలం(భద్రాచలంటౌన్): కేక్‌కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య



అశ్వాపురం: గౌతమీనగర్ కాలనీలో మాట్లాడుతున్న భారజల కర్మాగారం జీఎం జగ్గారావు



కరకగూడెం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



దమ్మపేట: మొద్దులగూడెంలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



భద్రాచలం(భద్రాచలంటౌన్): అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చంద్రుగొండ: అంబేడ్కర్‌నగర్‌లోని యువజన మండలి ఆధ్వర్యంలో కేక్ కటింగ్..



బూర్గంపాడు: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



దుమ్ముగూడెం: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు



భద్రాచలం(భద్రాచలంటౌన్): కేక్‌కట్ చేసి పంచుతున్న హిజ్రాలు



దమ్మపేట: కోర్టులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



కరకగూడెం: పినపాకలోని ఎంపీడీఓ కార్యాలయంలో..



అశ్వారావుపేట: వ్యవసాయ కళాశాలలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు



మణుగూరుటౌన్: బీసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో...



గుండాల: మర్కోడులో..



చర్ల: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



అశ్వారావుపేటరూరల్: తిరుమలకుంట గ్రామంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి..

ఎమ్మెల్యే జారే పర్యటన

దమ్మపేట: మండల పరిధిలో సుడిగాలి పర్యటన చేసిన స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం మండలంలోని దమ్మపేట, మందలపల్లి, పట్వారిగూడెం, మొద్దులగూడెం, అంకంపాలెం తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే జారే సుడిగాలి పర్యటన చేశారు. దమ్మపేట గ్రామంలో అయ్యప్ప ఆలయాన్ని సందర్శించారు. అంబేడ్కర్ జయంతిను పురస్కరించుకుని మందలపల్లి, పట్వారిగూడెం గ్రామాల్లో స్థానికులతో కలసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి, అందరికీ పంచారు. మొద్దులగూడెం గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులతో కలసి సరదాగా కాసేపు క్రికెట్ ఆడి, సందడి చేశారు. అంకంపాలెం గ్రామంలో ఇటీవలే మరణించిన పూనెం శ్రీనివాస్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. పలు శుభాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత

అశ్వారావుపేటరూరల్: కాలినడకన భద్రాచలం వెళ్తున్న రామభక్తులకు ఆదివారం రాత్రి అల్పాహారాన్ని అందించారు. మండలంలోని వినాయకపురం వద్ద ఉన్న చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద జిల్లా పెరిక కుల సంక్షేమ సంఘం బాధ్యుడు అంకత ఉమామహేశ్వరరావు, కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో సుమారు 3 వేలకుపైగా భక్తులకు అల్పాహారాన్ని వితరణగా పంపిణీ చేశారు. మజ్జిగ పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే పాయం పరామర్శ

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన జెట్టి సాంబశివరావు కుమారుడు రోహిత్ వరుణ్ ఇటీవల ప్రమాదవ శాత్తూ కింద పడి చేయి విరగడంతో ఆదివారం వారి నివాసంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సాంబశివరావు కుటుంబసభ్యులను కలిశారు. బాలుడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. పాములపల్లి గ్రామంలో కొమరం నరేష్–పార్వతి దంపతుల కుమార్తె సాయిగీతిక ఓణీల అలంకరణలో వేడుకలో ఎమ్మెల్యే పాయం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీ కమటం నరేష్, జిల్లా, మండల కో ఆప్షన్ సభ్యులు షర్ఫియుద్దిన్, ఎస్‌కె ఖదీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలర్ల వితరణ

చర్లరూరల్: తన తండ్రి దేవ భక్తుని సాంబశివరావు రెండో వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు ఆర్‌కే సీడ్స్ అధినేత దేవభక్తుని రామకృష్ణ చర్ల శాఖా గ్రంథాలయానికి రూ.10 వేల విలువచేసే రెండు కూలర్లను ఆదివారం వితరణగా అందించారు. ఎండలు తీవ్రతరం అవుతున్న క్రమంలో పోటీ పరీక్షల కోసం గ్రంథాలయానికి వచ్చి చదువుకునే విద్యార్థుల కోసం తన తండ్రి జ్ఞాపకార్థం కూలర్లను ఇచ్చినట్లు రామకృష్ణ తెలిపారు. చీమలమర్రి మురళీకృష్ణ, రాజు, జి.భాస్కరరావు, నాగరాజు, వరప్రసాద్, లైబ్రేరియన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు సరికాదు

అశ్వారావుపేటరూరల్: రాజకీయ పార్టీల్లో ఉండే వ్యాపారులపై అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శనివారం రాత్రి స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సంకా ప్రసాద్‌తోపాటు మరికొంత మంది వ్యాపారుల సంస్థలు ఇళ్లలో తనిఖీ చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే.. ఆదివారం పలువురు వ్యాపారులను పరామర్శించి, ఆందోళన చెందవద్దని, అండగా ఉంటానని అన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. పోలీసుల తనిఖీలు, దాడులు, బెదిరింపులతో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులను లొంగదీసుకోవాలనే చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఉపయోగం లేదని, అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలే ఇంటింటికీ వెళ్లి స్థానిక ఎమ్మెల్యే పంపిణీ చేస్తున్నారని, ఆరు గ్యారంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, మాజీ జెడ్పీటీసీ జేకేవీ రమణారావు, సత్యవరపు సంపూర్ణ, శీమకుర్తి వెంకటేశ్వరరావు, యూఎస్ ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

ఏపీ సీఎంపై దాడి తగదు..

రాజకీయాల్లో దాడులు సరైన పద్ధతి కాదని, ఏపీ సీఎం వైఎస్ జగన్‌పై రాళ్లతో దాడి చేయడం గర్హనీయమని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఏపీలో ఎన్నికల నేపథ్యంలో బస్సు యాత్రలో భాగంగా సభలో ప్రసంగిస్తున్న సీఎం జగన్‌పై దుండగులు రాళ్లతో దాడి చేయడం అమానుషమన్నారు. ఏ రాజకీయ పార్టీ, నాయకులైన హింస, దాడి ఘటనలకు దూరంగా ఉండాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

బూర్గంపాడు: సారపాకలోని శ్రీరాంపురం కాలనీ వద్ద ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో అదే కాలనీకి చెందిన మోటార్ సైకిలిస్ట్ కర్రి నాగేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. జాతీయ రహదారిపై వెళ్తున్న నాగేశ్వరరావు మోటార్ సైకిల్ ప్రమాదానికి గురైంది. అతని తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతనిని వెంటనే భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియలేదని పోలీసులు చెబుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

అశ్వారావుపేట(ములకలపల్లి): ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దారా రమేశ్ అన్నారు. సంఘ మండల అధ్యక్షుడు అత్యం రాంబాబు ఆధ్వర్యంలో ములకలపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా అధ్యక్ష పదవికి తాను పోటీలో ఉన్నట్లు ప్రకటించారు. సంఘ జిల్లా ఎన్నికల్లో మద్దతిచ్చి, తనకే ఓటు వేయాలని అభ్యర్థించారు. కొదుమూరి వీరగోపాల్, బిక్కుమళ్ల వేణుగోపాల్, పద్దం నర్సింహారావు, కొదుమూరి నాగేశ్వరరావు, ఓబులశెట్టి ప్రభాకర్, బిక్కుమళ్ల సుధాకర్ పాల్గొన్నారు.

గోటి తలంబ్రాలు సంసిద్ధం

అశ్వారావుపేట(ములకలపల్లి): ములకలపల్లిలోని శ్రీభక్త అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుక కార్యక్రమాలు మొదలయ్యాయి. స్థానిక పూజారి ముకందల రమాదేవి, సత్యనారాయణశాస్త్రి దంపతుల పర్యవేక్షణలో సాంప్రదాయబద్ధంగా ఆదివారం సీతారామచంద్ర స్వామికి గోటి తలంబ్రాలను తయారు చేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

దుమ్ముగూడెం: మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన దళిత ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పోడెం వీరయ్య, మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బలరాం నాయక్ మాట్లాడుతూ.. మళ్లీ తన్ను గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని అన్నారు. చింతిరియాల రవి కుమార్, అడబాల వెంకటేశ్వరావు, రౌతు నర్సింహారావు, వీరమాచినేని వినీల్, బత్తుల శోభన్ బాబు తదితులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా పెద్దమ్మతల్లి కొలుపు

అశ్వారావుపేట(ములకలపల్లి): కమలాపురం గ్రామంలో పెద్దమ్మతల్లి కొలుపును అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఐదు రోజులుపాటు నిర్వహించే ఈవేడుకల్లో తొలుత పెద్దమ్మతల్లి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. సమీప శనివారం అడవుల నుంచి సంద్ర సరువులను తీసుకొచ్చి, ప్రత్యేక పూజాధికాలు చేశారు. అర్ధరాత్రి వేళ పందిరి మీదకు చేర్చారు. చివరిరోజైన ఆదివారం నిర్వహించిన అగ్నిగుండ ప్రవేశ సమయం భక్తులతో కిటకిటలాడింది. శివసత్తుల నృత్యాలు, డప్పు వాయిద్యాలు, భక్తుల జయజయ ధ్వానాల నడుమ పలువురు నిప్పులగుండం తొక్కారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ మట్ల నాగమణి మొక్కలు సమర్పించుకున్నారు. స్థానిక కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, సొసైటీ డైరెక్టర్ అనుమల సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

దుమ్ముగూడెం: పర్ణశాల ప్రాముఖ్యత తెలిసేలా ముద్రించిన కరపత్రాలను భద్రాచలం దేవస్థానం ఆలయ ఈఓ ఎల్ రమాదేవి ఆదివారం ఆవిష్కరించారు. మొట్టమొదటిసారిగా పర్ణశాల దివ్య క్షేత్రం సంబంధించి శ్రీరామనవమి ఉత్సవాలు, సాధారణ నిత్య ఉపయోగ వివరాల కరపత్రములను మల్టీకలర్‌లో ముద్రించి భక్తులకు సమాచారం నిమిత్తం అందజేసేందుకు ఈ కరపత్రాలు ముద్రించి ఆవిష్కరించినట్లు ఈఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రావణ్‌కుమార్,భవాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కపోతతో వ్యాధిగ్రస్తుల ఇబ్బంది..

భద్రాచలం(భద్రాచలంఅర్బన్): భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో ఆదివారం ఉక్కబోతతో రోగులు ఇబ్బందికి గురయ్యారు. కొత్రాజులగుట్ట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు భద్రాచలం పట్టణ వ్యాప్తంగా విద్యుత్ సరఫరాను ఆ శాఖ అధికారులు నిలిపివేశారు. దీని కారణంగా ఏరియా ఆస్పత్రిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. ఆస్పత్రికి జనరేటర్లు ఉన్నా వాటిని సరైన పద్ధతిలో ఉపయోగించకపోవడంతో పాటు సరైన సమయంలో జనరేటర్‌లో ఇందనం అయిపోవడంతో దాదాపు అరగంటపాటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, బాలింతలు, శిశువులు, గర్భిణులు ఇబ్బందులకు గురయ్యారు. కాగా ఇదే విషయంపై ఆస్పత్రి అధికారులను వివరణ కోరగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగిందని అది కూడా కొంచం సేపు మాత్రమే అని, దీని కారణంగా రోగులు ఇబ్బంది పడినట్లు ఎక్కడా కూడా ఫిర్యాదులు అందలేదని తెలిపారు.

వెండి కిరీటాలు అందజేత

అశ్వారావుపేటరూరల్: మండలంలోని తిరుమలకుంట గ్రామంలోగల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి ఆదివారం భక్తులు వెండి కిరీటాలను బహూకరించారు. అశ్వారావుపేటకు చెందిన కుంచం వెంకటేశ్వరరావు, రత్నకుమారి దంపతులు రూ.10వేల విలువైన వెండి కిరీటాలను తయారీ చేయించి ఆలయ అర్చకుడు రమేష్ చంద్రకు అందజేశారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ బాధ్యులు దాతలను అభినందించారు. గ్రామపెద్దలు సంకా సత్యానారాయణ, బొడ్డు సత్తిబాబు, జుజ్జురి దుర్గారావు, సాధు శ్రీను పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

భద్రాచలం(భద్రాచలంఅర్బన్): అగ్నిమాపక వారోత్సవాలను ఆదివారం భద్రాచలంలో ప్రారంభించారు. ముందుగా అగ్ని ప్రమాదాలలో మరణించిన అగ్నిమాపక సిబ్బందిని స్మరిస్తూ ఆ శాఖ ఉద్యోగులు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారికి ఘనంగా నివాళుర్పించారు. ఆపై భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌తో పాటు పలు ప్రాంతాల్లో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను చూపిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భద్రాచలం అగ్నిమాపక శాఖ హెడ్ కానిస్టేబుల్ గోవింద మాట్లాడారు. కార్యక్రమంలో భద్రాచలం సిబ్బంది ఏఎల్ఎఫ్ బండారు సతీష్, డ్రైవర్ ఆపరేటర్ కుమారస్వామి, శివాజీ, కిరణ్, రమేష్‌లు పాల్గొన్నారు.

కరకగూడెం: అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని పినపాక ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. ఆదివారం పినపాకలోని మండల అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా, జరిగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక సిబ్బంది డెమో ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌లో పోస్టర్లతో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది